ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది : 14.05.2024 సమయం : 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్ సభ  చివరి దశ ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేయడానికి ఈరోజుతో గడువు ముగిసింది. తుది దశలో మొత్తం 57 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.
2. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్, బిజెపీలు మినహా ఇతర రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 90 శాతానికి పైగా పరిష్కరించామని ఎన్నికల సంఘం తెలిపింది.
3. పోలింగ్ సిబ్బంది, ప్రభుత్వాధికారులమని చెప్పి, మోసాలు చేస్తున్న వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ ప్రజలను హెచ్చరించింది.
4. LTTE తీవ్రవాద సంస్థపై నిషేధాన్ని కేంద్ర ప్రభుత్వం మరో అయిదేళ్ళ పాటు పొడిగించింది.

LAST PHASE NOMINATIONS

లోక్ సభ ఏడవది, చివరి దశ ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేయడానికి ఈరోజుతో గడువు ముగిసింది. ఉత్తరప్రదేశ్, పంజాబ్ లలో 13 స్థానాల చొప్పున, పశ్చిమ బెంగాల్ లో 9, బీహార్ 8, ఒడిశా 6, హిమాచల్ ప్రదేశ్ 4, జార్ఖండ్ 3, కేంద్రపాలిత ప్రాంతం చండీగడ్ లో ఒక స్థానానికి కలిపి మొత్తం 57 లోక్ సభ స్థానాలకు ఈ తుది దశలో ఎన్నికలు నిర్వహిస్తారు. రేపు నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను శుక్రవారం లోపు ఉపసంహరించుకోవచ్చు. ఈ చివరి దశ ఎన్నికలు జూన్ 1న జరుగుతాయి. ఇదిలా ఉండగా, బిజెపి సీనియర్ నాయకుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోది వారణాసి నియోజకవర్గంలో ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు. వారణాసిలో ఏడవ దశలో ఎన్నికలు జరుగుతాయి. ప్రధానమంత్రి ముందుగా పవిత్ర గంగానదిలో స్నానం చేసి, కాలభైరవుని దీవెనలు తీసుకొని, కాశీలోని కొత్వాల్ లో నామినేషన్ దాఖలు చేశారు. బిజెపి మిత్రపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు, ఏక్ నాథ్ షిండే, జితన్ రామ్ మంజ్ షీ, సంజయ్ నిషాద్, రాందాస్ అథవాలే తోపాటు, బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, పార్టీ సీనియర్ నాయకులు రాజ్ నాథ్ సింగ్, హర్ దీప్ సింగ్ పూరీ తదితర ప్రముఖులు ప్రధానమంత్రి వెంట వున్నారు. ఇదిలా ఉండగా, నిన్న జరిగిన నాలుగో విడత పోలింగ్ లో తెలంగాణ రాష్ట్రంలో పోలింగ్ శాతం 65 శాతం దాటింది. భారత ఎన్నికల సంఘం ఇచ్చిన తాజా వివరాల ప్రకారం... భువనగిరిలో అత్యధికంగా 76.47 శాతం పోలింగ్ జరగగా, హైదరాబాద్ నియోజకవర్గంలో అత్యల్పంగా 46.08 శాతంగా నమోదైంది. సికింద్రాబాద్ నియోజకవర్గంలో 48.02 శాతం నమోదైంది. అదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబాబాద్, మహబూబ్ నగర్, మెదక్, నల్గొండ, నిజామాబాద్, జహీరాబాద్ లలో 70 శాతానికి పైగా ఓటింగ్ నమోదైంది. ఇదిలా ఉండగా ఉత్తరప్రదేశ్లో అన్ని రాజకీయ పార్టీల ప్రధాన నాయకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అమేటీ లోని munshiganj లో బిజెపి అభ్యర్థి కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ తరపున భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఈరోజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తరపున కిషోరీ లాల్ శర్మ పోటీ చేస్తున్నారు. కరోనా సంక్షోభం అనంతరం మన

అర్థవ్యవస్థ ఇబ్బందుల్లో పడ్డప్పటికీ ఎవరు ఆహారం లేని పరిస్థితి లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుని ప్రపంచంలోని అతి పెద్ద ధాన్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన అన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా అమెటి లో ప్రచారం నిర్వహించారు మరోపక్క కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ కూడా అమేటీ లో రోడ్ షో నిర్వహించారు సమాజ్వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీతో కలిసి ఝూన్సీలో ఎన్నికల ప్రచారం చేయగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే గోరకపూర్ మహారాజు గంజ్ లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే వ్యవసాయంపై జిఎస్టి తొలగిస్తామని ఆయన ప్రకటించారు.

NSD

REV. ECI-COMPLAINTS:

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్, బిజెపీలు మినహా ఇతర రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 90 శాతానికి పైగా పరిష్కరించామని, ప్రధాన ఫిర్యాదులేవీ పెండింగ్ లో లేవని ఎన్నికల సంఘం తెలిపింది. దేశ వ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు చేసిన 425 ప్రధాన ఫిర్యాదుల్లో 400 కేసులను పరిష్కరించినట్టు ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో తెలిపింది. వీటిలో కాంగ్రెస్ 170, బిజెపి 95, ఇతర పార్టీలు 160 ఫిర్యాదులు దాఖలు చేశాయని, కాంగ్రెస్, బిజెపీలు – ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనపై పరస్పరం చేసుకున్న ఫిర్యాదులు పెండింగ్ లో వున్నాయని ECI తెలిపింది. గతంలో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన నాయకులకు ఎన్నికల సంఘం వ్యక్తిగతంగా నోటీసులు జారీ చేసింది.

NSD

JAIRAM-NIRMALA

కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో గురించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జైరామ్ రమేష్ ఈరోజు తిరస్కరించారు. ఎన్.డి.ఏ ప్రభుత్వంతో పోలిస్తే, యు.పి.ఏ హయాంలో జి.డి.పి పెరుగుదల, ఉద్యోగ కల్పన అధికంగా వుండేవని, తక్కువ ద్రవ్య లోటు, జాతీయ రుణంతోనే యు.పి.ఏ పాలన చివరివరకు కొనసాగిందని ఆయన అన్నారు. బిజెపి ప్రభుత్వం వల్ల నిరుద్యోగం, ధరలు పెరిగాయని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ న్యాయ పత్ర మ్యానిఫెస్టోను ప్రశ్నిస్తూ బిజెపి నాయకురాలు నిర్మలా సీతారామన్... అందులో చేసిన హామీలు అమలు చేయడం వీలు కాదని, ఎంతగానో ఖర్చయ్యే ప్రతిపాదనలని విమర్శించారు. పన్నులు పెంచకుండా భారీగా అప్పులు చేయకుండా, అర్థ వ్యవస్థను నాశనం చేయకుండా ఏవిధంగా ఆ ప్రతిపాదనలు అమల్లోకి తెస్తారో రాహుల్ గాంధి వివరించాలని నిర్మలా సీతారామన్ అన్నారు.

NSD

MHA-FRAUD:

పోలింగ్ సిబ్బంది, ప్రభుత్వాధికారులమని చెప్పి, మోసాలు చేస్తున్న వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ ప్రజలను హెచ్చరించింది. పోలీస్, సిబిఐ, నార్కోటిక్స్ శాఖ, భారత రిజర్వ్బ్యాంక్, ఈడి మొదలైన సంస్థల సిబ్బందిమని చెప్పి సైబర్ నేరస్తులు తమను బెదిరించడం, డబ్బు గుంజడం, బ్లాక్ మెయిల్ మొదలైనవి చేస్తున్నారని అంటూ... జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో భారీ సంఖ్యలో ఫిర్యాదులు అందాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. కొన్నిసార్లు అమాయక ప్రజలను డిజిటల్ అరెస్టు చేశామని చెప్పి, తమ డిమాండ్లు నెరవేరేంతవరకు నేరస్తులు వారిని స్కైప్ లేదా ఇతర వీడియోకాన్ఫరెన్స్ వేదికలపైన కదలకుండా బంధీలుగా వుంచుతున్నారని తెలుస్తోంది. ఈ నేరస్తులు పోలీస్ స్టేషన్లు, ప్రభుత్వ కార్యాలయాల మాదిరి సెట్టింగ్ లో యూనిఫామ్ లు ధరించి, బాధితులను

నమ్మిస్తున్నారని, అనేక మంది అటువంటి నేరస్తులకు పెద్ద సంఖ్యలో డబ్బు ముట్టచెప్పారని ప్రకటనలో వివరించారు. సరిహద్దు ఆవల నుంచి నేరస్తుల ముఠా వారు ఈ ఆన్ లైన్ నేరాలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. బాధితులు ఇటువంటి సంఘటన జరిగిన వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా సైబర్ క్రైమ్ వెబ్ సైట్ పై ఫిర్యాదు చేయాలని మంత్రిత్వ శాఖ సూచించింది.

NSD

KAVITHA

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో నిందితురాలు బి.ఆర్.ఎస్ – ఎమ్.ఎల్.సి కవిత ప్రస్తుత జ్యుడిషియల్ కస్టడీని ఢిల్లీ రౌస్ ఎవెన్యూ కోర్టు మళ్ళీ ఈ నెల 20వ తేదీ వరకు పొడిగించింది. కవిత జ్యుడిషియల్ కస్టడీ ఈరోజు ముగిసింది. ఈ కేసుకు సంబంధించి అనుబంధ ఛార్జ్ షీట్ దాఖలు చేసేందుకు మరొక 14 రోజుల సమయం ఇవ్వాలని ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ చేసిన విజ్ఞప్తి మేరకు కోర్టు కేసును పరిశీలించి, కవిత జ్యుడిషియల్ కస్టడీని పొడిగించాలని నిర్ణయించింది.

NSD

REV. CENTRE-LTTE BAN:

లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈళం – LTTE తీవ్రవాద సంస్థపై విధించిన నిషేధాన్ని కేంద్ర ప్రభుత్వం మరో ఐదేళ్ళ పాటు పొడిగించింది. LTTE మన దేశ సార్వభౌత్వానికి, ప్రాదేశిక సమగ్రతకు ముప్పు కలిగించే కార్యకలాపాలను కొనసాగిస్తున్న దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. LTTE విచ్ఛిన్నకర వేర్పాటువాద కార్యకలాపాలను కొనసాగిస్తూ, భారత జాతీయుల భద్రతకు

ప్రమాదకరంగా పరిణమిస్తోందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. 2019 మేలో LTTE ని చట్ట వ్యతిరేక సంస్థగా ప్రకటించిన ప్రభుత్వం ఐదేళ్లపాటు సంస్థను నిషేధించింది.

NSD

KERALA - ORANGE ALERT

కేరళలో కొన్ని ప్రాంతాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షం కురుస్తుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. పతనం తిట్ట, ఇదుక్కి జిల్లాల్లో ఆరంజ్ అలెర్ట్ జారీ చేశారు. రాష్ట్రంలో మరో ఎనిమిది జిల్లాల్లో ఎల్లో అలెర్ట్ కూడా జారీ చేసి, భారీ వర్షపాతం దృష్ట్యా రాత్రి పూట పర్వత ప్రాంతాల్లో ప్రయాణించరాదని తెలియజేసింది.

NSD

REV. PoK- VIOLENCES

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లో పాకిస్తాన్ దళాలకు, ప్రజలకు మధ్య జరిగిన ఘర్షణల్లో నలుగురు  మరణించారు. వంద మందికి పైగా గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు తుపాకీ గాయాల మూలంగా మరణించారని, మరొకరు పోలీసు అధికారి అని అధికారులు చెప్పారు. గోధుమపిండి వంటి నిత్యావసరాల ధరలు అత్యధికంగా వుండటంతో, వేలాదిమంది గత శుక్రవారం నుంచి వీధుల్లో నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు. విద్యుత్ కోతల పట్ల కూడా వారు నిరసన ప్రకటిస్తున్నారు.

NSD

ఇండియా గ్రీన్ హైడ్రోజన్

నెదర్లాండ్స్ లోని రాటర్ డ్యామ్ లో జరుగుతున్న 2024 ప్రపంచ హైడ్రోజన్ సదస్సులో మన దేశం తొలిసారిగా ఒక పెవిలియన్ ఏర్పాటు చేసింది. పునర్ వినియోగ ఇంధన శాఖ కార్యదర్శి

భూపిందర్ భళ్లా ప్రారంభించిన ఈ పెవిలియన్... గ్రీన్ హైడ్రోజన్ రంగంలో దేశ ప్రగతిని ప్రముఖంగా ప్రదర్శిస్తోంది.

NSD

ఐపిఎల్

ఐపిఎల్ క్రికెట్ లో ఈరోజు న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు – లక్నో సూపర్ జైంట్స్ తో తలపడుతుంది.

NSD

**UP POLL CAMPAIGN:** Top leaders of all political parties today campaigned in Uttar Pradesh. BJP national president J P Nadda today addressed a political gathering in Munshiganj in Amethi in support of BJP candidate and Union minister Smriti Irani who is pitted against the Congress's Kishori Lal Sharma. He said that after during Corona crisis the economy was in bad state but our government made sure that no-one sleeps without food and started world's biggest grain distribution scheme. Chief Minister Yogi Adityanath also addressed the rally in Amethi. On the other hand, Congress General secretary Priyanka Gandhi Vadra also campaigned in Amethi today and addressed street gatherings. Samajwadi party president Akhilesh Yadav addressed a joint rally with Congress leader Rahul Gandhi in Jhansi in support of Congress candidate Pradeep Jain. Congress President Mallikarjun Kharge also held a rally at Chauri Chaura near Gorakhpur and in Maharajganj. He said that if his party comes to power then GST on farming will be removed.

<><><>

Election Commission has said that over 90 percent complaints have been disposed by it **since the enforcement of Model Code of Conduct** and no major complaint pending from political parties except Congress and BJP. In a statement today, the Commission said, 425 major complaints have